
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

కృష్ణా జిల్లా వార్తలు

సోమవారం 15 జనవరి 2024



- అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో రెండు జిల్లాల్లో పందేలు
- బరుల్లో వైసీపీ నాయకుల ఫ్లెక్సీలు
- గుడివాడ కే కన్వెన్షన్‌లో జూద క్రీడలు
- అంపాపురం, పైపులరోడ్డు, యనమలకుదురులో భారీగా పందేలు
- జగ్గయ్యపేటలో దేవదాయ భూమిలో నిర్వహణ
- పనిలో పనిగా వైసీపీ అసంతృప్తులకు గేలం
- జూదాల్లో ఎమ్మెల్యేల అనుచరులకు వాటాలు
- విజయవాడలో లాడ్జీలు, హోటల్స్ ఫుల్



కోట్లాట..!

తొలిరోజు రూ.100 కోట్ల పైబడి పందేలు



అనుకున్నదే అయ్యింది. సంక్రాంతి పండుగ మొదటి రోజు కోడి పందేలు జోరుగా సాగాయి. రెండు జిల్లాల్లో కలిపి ఆదివారం ఒక్కరోజే రూ.100 కోట్ల వరకూ చేతులు మారాయి. పోలీసులు ఎన్ని హెచ్చరికలు జారీ చేసినా.. ఎన్ని బైండోవర్లు చేసినా.. అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రతిచోటా కోడి పందేలు రూ.కోట్లకు పడగలెత్తాయి.

- 6లో..



• సందడిగా సంక్రాంతి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజధాని అమరావతిలోని మందడంలో ఆదివారం నిర్వహించిన 'పల్లె పిలుస్తోంది రా.. కదలిరా' కార్యక్రమంలో టీడీపీ-జనసేన 'భోగి సంకల్పం' తీసుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన ఇరు పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు రాజధాని రైతులు, మహిళలు మంగళహారతులు పట్టారు. సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.

అసమ్మతి సెగ

సిటింగ్‌లకు సీట్ల మార్పుపై స్థానిక నేతల ఆగ్రహం


పెనమలూరులో జోగి రమేశ్‌పై వెల్లువెత్తుతున్న నిరసనలు



కంకిపాడులో వైసీపీ నేతల బ్యానర్

- డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పదవికి పడమట స్నిగ్ధ రాజీనామా
- అదే బాటలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూడా..
- అధిష్ఠానం నిర్ణయాలు సరికాదంటూ ఫ్లెక్సీలు, ర్యాలీలు
- సెంట్రల్‌లో వెలంపల్లికి సీటుపై రచ్చ
- సరికాదంటున్న కార్పొరేటర్లు, బ్రాహ్మణ సంఘాలు
- ఎన్నికల నిధుల పేరిట భారీ వసూళ్లు

- 6లో..



కోట్లాట..!

తొలిరోజు రూ.100 కోట్ల పైబడి పందేలు ● అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో రెండు జిల్లాల్లో జోరుగా..

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : ఉమ్మడి జిల్లాలో తొలిరోజు రూ.100 కోట్ల పైబడి కోడి పందేలు జరిగాయి. తెరవెనుక ఉండి కొందరు, ముందుండి మరికొందరు కోడిపందేలు, పేకాట, గుం డాటలను నిర్వహించారు. పశ్చిమ కృష్ణా నుంచి తూర్పు కృష్ణా వరకు వైసీపీ నేతల కనుసన్నల్లో జూద క్రీడలు జోరుగా సాగాయి. గుడివాడలో మాజీ మంత్రి కొడాలి నానీకి చెందిన కే కన్వెన్షన్ సెంటర్‌లో పేకాట, గుండాట, లోపల-బయట ఆటలు సాగాయి. యనమలకుదురులో మంత్రి జోగి రమేశ్ ఫ్లెక్సీలు పెట్టుకుని మరీ పందేలు, పేకాట నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీ నాయకులు కొత్త ట్రిక్ అమలు చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు పట్టిం చుకోకపోవడంతో అసంతృప్తిగా ఉన్న మండల, గ్రామస్థాయి నాయకులను బుజ్జగించే పనిలో పడ్డారు. పేకాట, గుండాట, కోడిపందేల నిర్వహణలో వారికి వాటాలు ఇచ్చి సంతృప్తి పరుస్తున్నారు.


అంపాపురంలో ఫ్లడ్‌లైట్ల వెలుగులో నిర్వహిస్తున్న కోడి పందేలు

బరికో లెక్క

బాపులపాడు మండలం అంపాపురంలో భారీగా బరులు ఏర్పాటు చేశారు. ఒక్కో బరికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ పందేలు నిర్వహించాలని నిర్ణయించారు. ఒక్కో పందెం రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకూ జరుగుతున్నాయి. బరుల్లో ఉన్న వారి కంటే, బయట ఉన్నవారు ఎక్కువ పందేలు కడుతున్నారు. ఇక్కడ తొలిరోజు రూ.కోటి నుంచి రూ.2 కోట్ల పం దేలు నడిచినట్టు తెలుస్తోంది. యనమలకుదురులో యార్లగడ్డ రమేశ్, మహేశ్ టీమ్ ఆధ్వర్యంలో మంత్రి జోగి రమేశ్ ఫ్లెక్సీ లను బరుల వద్ద ఏర్పాటు చేశారు. గుండాట, నంబర్లాట, లోపల-బయట ఆటల్లో టేబుళ్లపై మద్యం సీసాలు పెట్టుకుని మరీ జూదాలు నిర్వహించారు. కంకిపాడు మండలంలోని ఉప్పు లూరు, ఈడుపుగల్లు, గుడవల్లులో భారీగా బరులు ఏర్పాటు చేశారు. పెనుగంచిప్రోలులో ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జూదం నిర్వహించారు. నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, విజయ వాడ రూరల్ మండలంలో ఆదివారం ఉదయం నుంచే కోడి పందేలు మొదలయ్యాయి. జగ్గయ్యపేట నియోజకవర్గం తిరుమలగిరిలోని దేవదాయ శాఖ భూమిలో, గరికపాడులో ప్రభుత్వ భూమిలో పందేల బరులను ఏర్పాటు చేశారు. తెలం గాణ సరిహద్దు ప్రాంతం కావడంతో ఖమ్మం, నల్లగొండ, సూర్యా పేట, కోదాడ ప్రాంతాల నుంచి పందెపురాయుళ్లు అధిక సంఖ్య లో వచ్చారు. కొత్తూరు తాడేపల్లి, పాములకాల్వ, అంబాపురంలో అధికార పార్టీ నేతల కనుసన్నల్లో పందేలు, పేకాట జరిగాయి. కొన్నిచోట్ల నిర్వాహకులను పోలీసులు బైండోవర్ చేశారు. వారు స్టేషన్లలో ఉన్నా అనుచరులు మాత్రం ఆటలను ఆగనివ్వలేదు.

నేటి నుంచి పొట్టేళ్ల యుద్ధం

అంపాపురంలో ఈసారి కోడిపందేలతో పాటు పొట్టేళ్ల పం దేలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను సోమవారం నుంచి మొద లుపెడతారు. ఆదివారం కోడిపందేలు, పేకాట, గుండాట జోరుగా జరిగాయి. హైదరాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి 280 పొట్టేళ్లు అంపాపురం చేరుకున్నాయి. ఈ పోటీలకు ప్రత్యే కంగా బరులను ఏర్పాటు చేశారు. ఒక్కో పొట్టేలు వద్ద ముగ్గురు, నలుగురిని కాపలా ఉంచుతున్నారు. ప్రత్యర్థి పొట్టేలును బలంగా ఢీకొట్టడానికి ప్రత్యేక ఆహారాన్ని అందజే స్తున్నారు.


అంపాపురంలో కేసినో


ఆరుబయట బార్ అండ్ రెస్టారెంట్


లిక్కర్ దుకాణం

అంపాపురంలో జోరుగా

కోడిపందేలు, కేసినో

హనుమాన్‌జంక్షన్‌రూరల్: రాష్ట్రవ్యాప్తంగానే గాక ఇతర రాష్ట్రాల్లోనూ పేరెన్నిక గన్న అంపాపురం కోడిపందేల బరిలో పోలీసుల పహారా కారణంగా కోడిపందేలు, కేసినో మధ్యాహ్నం ప్రారంభమయ్యాయి. ప్రధానబరిలో రూ.5 లక్షలకు పైనే కోడిపందేలు నిర్వహిస్తున్నారు. పక్కన 8 చిన్నబరుల్లో రూ.4 లక్షల నుంచి రూ.లక్ష వరకూ కోడిపందేలు నిర్వహిస్తున్నారు. మూడు శిబిరాల్లో ఏర్పాటు చేసిన కేసినోలో నగదు లెక్కపెట్టేందుకు యంత్రాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, వాకీటాకీలతో కూడిన బౌన్సర్లతో అనుమతి లేకుండా అన్యులెవరినీ అనుమతించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేశారు. సంక్రాంతి పండుగ మూడురోజుల్లో పగలురాత్రి తేడాలేకుండా నిర్వహించే కోడిపందేలు, క్యాసినోల రూపంలో కోట్లాది రూపాయలు చేతులు మారనున్నాయి. పందేలను చూసేందుకు వచ్చిన వారి కార్లతో అంపాపురం వద్ద జాతీయ రహదారి పక్కనేగల సర్వీస్ రోడ్డు నిండిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొంతమంది తమ కార్లను రహదారి పక్కనేగల ఖాళీ స్థలాల్లో నిలిపి పందేలను తిలకించేందుకు వెళ్లిపోయారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో కేవలం నగదు చెల్లింపులే ఉండగా, అంపాపురం బరిలో ప్రజల సౌకర్యార్థం ఫోన్‌పే సౌకర్యంతో లిక్కర్ దుకాణంతో అన్నిరకాల మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఆరుబయట రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. తెలంగాణ నుంచి వచ్చిన వారు తమతో పాటే మద్యం తెచ్చుకుంటున్నారు. కేసినోలో పాల్గొనే వారికి మందు, విందు టేబుళ్ల వద్దకే సమకూర్చేలా వ్యక్తులను నియమించారు. గోవాకు చెందిన సంస్థ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత మధ్య మూడు కేసినో శిబిరాలను ఏర్పాటు చేశారు. నగదు లెక్కించి కాయిన్స్ ఇచ్చేందుకు ప్రత్యేకంగా యంత్రాలను వినయోగిస్తున్నారు. మూడు శిబిరాలకు వేర్వేరుగా పాస్‌లు, పాల్గొనేవారికి ప్రత్యేకంగా చేతి కంకణాలు ఇస్తున్నారు

బరిపై పోలీసుల దాడి

● **తాత్కాలికంగా మూసివేత**

హనుమాన్‌జంక్షన్ సీఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో వీరవల్లి ఎస్సై చిరంజీవి, హనుమాన్‌జంక్షన్ ఎస్సై జనార్ధన్, తిరుమలరావులతో కూడిన బుధవారం ఆదివారం రాత్రి 8గంటలకు అంపాపురం బరిపై ఆకస్మికంగా దాడి చేశారు. అనుమతి తీసుకున్న సమయం మీరి కోడిపందేల నిర్వహణ చేయడం నేరమని తెలుపుతూ నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. సాయంత్రం 6గంటల తర్వాత కోడిపందేలు నిర్వహించరాదని, హద్దు మీరితే చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. బరి వద్దకు ఎవరూ రాకుండా వీరవల్లి, హనుమాన్‌జంక్షన్ ఎస్సైల పర్యవేక్షణలో సిబ్బందితో పహారా ఏర్పాటు చేశారు.

అసమ్మతి సెగ!

(విజయవాడ-ఆంధ్రజ్యోతి)

పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా జోగి రమేశ్‌ను నియమించడంపై వైసీపీ స్థానిక నేతలు తీవ్రస్థాయిలో అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానికుడికే వైసీపీ టికెట్ ఇవ్వా లంటూ ఆందోళనలకు దిగుతున్నారు. డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్ర శేఖర్ ఈ నినాదాన్ని తెరపైకి తెచ్చారు. జోగికి టికెట్ ఇచ్చినం దుకు నిరసనగా స్నిగ్ధ ఇప్పటికే పదవికి రాజీనామా చేయగా, తుమ్మల చంద్రశేఖర్ సైతం అదే ఆలోచన చేస్తున్నారు. కాగా, జోగి రమేశ్‌ను పెనమలూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చా ర్జిగా నియమించడం సరైన చర్య కాదంటూ కంకిపాడు బస్టాండ్‌లో ఫ్లెక్సీలు వెలిశాయి. మరోవైపు సెంట్రల్ నియోజ కవర్గంలోనూ వెలంపల్లికి కార్పొరేటర్లు సహకరించే పరిస్థితి కనిపించడం లేదు. సిటింగ్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు రోజుకో డివిజన్‌లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తాను పోటీలో ఉంటా నని, తనకే సహకరించాలని సందేశాలు పంపుతున్నారు. స్థానికేతరులకు అవకాశం కల్పిం చవద్దని ఆయన అనుచరులు ప్రచారం చేస్తున్నారు. విష్ణుకు టికెట్ నిరాకరిం చడంపై బ్రాహ్మణ సామాజికవర్గం ఆగ్ర హంతో ఉంది. నియోజకవర్గ ఇన్‌చార్జులుగా నియమితులై రోజులు కూడా గడవక ముందే వెలంపల్లి, జోగి రమేశ్‌లు తమ కొత్త నియోజకవర్గాల్లో అప్పుడే వసూళ్ల దందాకు తెర లేపారన్న ఆరోపణలు వస్తున్నాయి. అధిష్ఠానం ఆదేశాల మేరకు సెంట్రల్‌కు వచ్చిన వెలంపల్లి శ్రీనివాసరావు తన సామాజికవర్గానికి చెందిన వ్యాపారులకు ఫోన్లు చేసి తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. అదే సమయంలో ఎన్నికల నిధుల పేరుతో వసూలు మొదలుపెట్టారు. వ్యాపారుల స్థోమతను బట్టి ఎన్నికల వ్యయమంటూ ఆఫర్ ఇస్తున్నారు. మళ్లీ తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుం దంటూ డబ్బు ఇవ్వని వారిని బెదిరిస్తున్నారు. ఒక్కో వ్యాపారి నుంచి రూ.50 లక్షల వరకు వసూ లు చేస్తున్నారని సమాచారం.

పెనమలూరు నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే పార్థ సారథిని అపఖ్యాతి పాలు చేయడంలో కీలకపాత్ర పోషించిన ఓ వీరభక్త హనుమాన్ ప్రస్తుతం జోగి రమేశ్ చెంతకు చేరారు. సారథి పేరు చెప్పి పెనమలూరులో భారీగా వసూళ్లు చేసి గట్టిగా సొమ్ము చేసుకున్న ఈయన తాజాగా జోగి రమేశ్ పేరుతో వసూళ్లకు తెర దీశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే పార్థసారథికి వీరభక్తుడిగా ఉన్న ఈ హనుమంతుడు ఓ బార్ మార్పు విషయంలో ఎమ్మెల్యేతో విభేదించాడు. ఆయనకు దూరమయ్యాడు. ఈ బార్ వివాదంలో తనకు సహకరించలేదం టూ నియోజకవ ర్గంలోని ఓ మున్సిపల్ ఉన్నతాధికారిపై కక్షకట్టిన ఈయన జోగి రమే శ్‌కు సదరు అధికారిపై ఉన్నవి లేనివి నూరిపోసి బదిలీ చేయించేందుకు ప్రయత్ని స్తున్నాడు. భవన నిర్మాణ దారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఫోన్లు చేసి పెనమ లూరులో గెలిచేది జోగి రమేశ్ అని, ఆయనకు సహకరించక పోతే మున్ముందు ఇబ్బందులు పడతారని బెదిరిస్తున్నాడు. జోగి రమేశ్‌ను ప్రసన్నం చేసుకునేందుకు ఎన్నికల నిధులు సమర్పించుకోవాలని సూచిస్తున్నాడు. పార్థసారథిపై అవినీతి ఆరోపణలు రావడానికి కీలకమైన ఈ వీరభక్త హనుమాన్‌ను దూరం పెట్టకపోతే జోగి రమేశ్ ఎన్నికల్లో గెలవడం అసాధ్య మని సొంత పార్టీ నాయకులే వ్యాఖ్యాని స్తున్నారు. మరోవైపు నియోజకవర్గంపై పట్టు సాధించేందుకు జోగి రమేశ్ అప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టారు. సారథి హయాం లో పెనమ లూరు, కంకిపాడుకు తన సామాజికవర్గానికి చెందినవారిని సీఐలుగా నియమింపజేసుకున్నారు. జోగి రమేశ్ వారిని బదిలీ చేయించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం.

పెనమలూరు టికెట్ స్థానికులకే కేటాయించాలి

కంకిపాడు: వైసీపీ పెనమలూరు అభ్యర్థిగా మంత్రి జోగి రమేశ్ పేరును ప్రకటించటంతో ఆ పార్టీ శ్రేణుల నుంచి కంకి పాడులో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పెనమలూరు టికె ట్‌ను స్థానికులకే కేటాయించాలని బైక్ ర్యాలీలు చేస్తున్నారు. ఫ్లెక్సీలు కట్టి నిరసనలు తెలుపుతున్నారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ (బుడ్డి)కి సీటు కేటాయించా లంటూ ఆయన అభిమా నులు, అనుచరులు, శనివారం భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకో చేశారు. ఆదివారం కంకిపా డులో బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. పెనమ లూరు టికెట్‌ను మహిళకు కేటాయించాలని నియోజకవర్గ వైసీపీ నాయ కులు, కార్యకర్తల పేరుతో కంకిపాడు సెంట ర్‌లో భారీ ఫ్లెక్సీని రాత్రికి రాత్రే ఏర్పాటు చేశారు.



గ్రామాల్లో పేకాట, కోడిపందేలు

పామర్రు : మచిలీపట్నం--విజయవాడ రహదారిలో మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న రియల్ ఎస్టేట్ భూముల్లో, గుడివాడ-పామర్రు ప్రధాన రహదారి పక్కన అడ్డాడ సమీ పంలో కొత్త పెదమద్దాలి ఇటుక బట్టీల భూముల్లో అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో కోడిపందేలు, పేకాట, గుండాట భారీ ఎత్తున జరుగుతున్నాయి. స్టాల్స్ ఏర్పాటు చేసుకున్న వారితో పాటు చూసేందుకు విచ్చేసిన ప్రజల నుంచి వాహనాల పార్కింగ్ రుసుం కూడా భారీ వసూలు చేస్తున్నారు. **బంటుమిల్లి** : కోడిపందేలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. అర్త మూరులో రెండు బరులు, బంటుమిల్లి, పెందుర్రు, ముల్లపర్రు, నాగేశ్వరరావుపేట గ్రామాలలో పెద్దపెద్ద బరులు ఏర్పాటు చేశారు. లంక గ్రామాల్లో చిన్న బరులు ఏర్పాటు చేసి పందేలు నిర్వహిస్తున్నారు. కోడూరు : కోడూరులో సంక్రాంతి పండు గ సందర్భంగా కోడిపందాలు, పేకాట, కోసుముక్క, పులి మేక వంటి జూద క్రీడలు జోరుగా సాగిస్తూ పందాల రాయు ళ్లు రెచ్చిపోతున్నారు. విశ్వనాథపల్లి, మందపాకల గ్రామాలలో అధికార, ప్రతిపక్ష నేతలు బరులు జోరుగా నిర్వహిస్తున్నారు. **చల్లపల్లి** : భోగి పర్వదినం రోజునే ఆదివారం గ్రామాల్లో కోడి పందెం బరిలు వెలియటంతో పందెంరాయుళ్లు బారులు తీరారు. వెలివోలు గ్రామంలో కరకట్ట దిగువన కోడిపందేల బరులు ఏర్పాటుచేశారు. **కూచిపూడి** : కూచిపూడి, అయ్యంకి అడ్డ రోడ్డు వద్ద కోడిపందాలు జోరుగా జరుగుతు న్నాయి. వారం రోజుల ముందు నుంచే పొలాలను చదును చేసి బరులు సిద్ధం చేశారు. ఒకరిపై ఒకరు రాజకీయ విమ ర్శలు చేసుకునే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఈ ఏడాది సంయుక్తంగా కోడిపందాల బరులు ఏర్పాటు చేశారు. **అవనిగడ్డ** : మామిడితోటలు, లంక భూముల్లో కోడిపందాల బరు లను ఏర్పాటు చేశారు. కోడిపందాలతోపాటు గుండాట, చిత్తు లాట పెద్ద ఎత్తున సాగాయి. పాత ఎడ్లంక వెళ్లే దారిలో మామిడితోటల్లో, మోదుమూడి వద్ద, పులిగడ్డ వద్ద కోడిపం దాల బరులు ఏర్పాటు చేయగా, పెద్ద ఎత్తున పందాల రాయుళ్లు అవనిగడ్డకు తరలివచ్చారు. **మోపిదేవి** : పెద ప్రోలు పంచాయతీలోని ఓ ప్రైవేట్ వెంచర్‌లో అధికార పార్టీ నాయకులు ఆదివారం కోడిపందేలు నిర్వహించారు. పందెంరా యుళ్లకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా షామియానాలు ఏర్పాటు చేసి మరీ కొనసాగించారు. **ఘంటసాల** : లంక పల్లిలో ఆదివారం భారీగా కోడిపందేలు, పేకాట నిర్వహిం చారు. మచిలీపట్నం - చల్లపల్లి జాతీయ రహదారి పక్కనే ఉన్న ప్రాంగణంలో పెద్ద పెద్ద భారీ టెంట్లు వేసి పందేలు నిర్వ హించారు. **పమిడిముక్కల** : హనుమంతపురం అడ్డరోడ్డు వద్ద, ముళ్ళపూడి కోడిపందేలు, పేకాట జోరుగా సాగాయి. పందేలరాయుళ్లు, పేకాట రాయుళ్లతో బరులు కిక్కిరిసాయి. తోట్లవల్లూరు : తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం, గరికపర్రు గ్రామాల్లో ఆదివారం కోలాహలంగా కోడిపందేలు మొదల య్యాయి. తోట్లవల్లూరులో వైసీపీ నేత, జడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, కిలారం శ్రీనివాసరావు కోడిపందే లను ప్రారంభించారు. పోలీసుల ఆంక్షలున్నప్పటికీ అధికార పార్టీ నేతలు దగ్గరుండి పందేలను మొదలు పెట్టారు. కోడిపం దేలతో పాటు **పేకాట కూడా జోరుగా జరుగుతోంది.** మచి లీపట్నం టౌన్ : మేకావారిపాలెంలో పేకాట, కోడి పందేలు జోరుగా జరిగాయి. గిలకలదిండి, రుద్రవరం, చిన్నాపురం లో జోరుగా కోడిపందేలు జరుగుతున్నాయి.

ఘనంగా ఎన్టీఆర్ శతజయంత్యుత్సవం

ఘంటసాల, జనవరి 14: టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు శత జయంత్యుత్సవాన్ని ఆదివారం ఘంటసాలలో ఘనంగా నిర్వహించారు. ఘంటసాల పంచాయతీ కార్యాలయం వద్ద నందమూరి తారక రామారావు ప్రాంగణ పైలాన్‌ను, ఎన్టీఆర్ విగ్ర హాన్ని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఎస్‌ఆర్‌ఐ రంగనాథ బాబు ఆవిష్కరించారు. జలదీశ్వరస్వామి దేవాలయ ప్రాం గణం వద్ద నిర్వహించిన సభలో మండలి మాట్లాడారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని, ప్రభావాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. అధికారానికి దూరంగా ఉన్న కొన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగ స్వామ్యం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనకళ్ల పేర్కొన్నారు. గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఎస్ఆ ర్ఐ డాక్టర్ దండమూడి రాజేంద్రప్రసాద్, బాణావత్ వెంకటేశ్వరమ్మ, మండలి వెంకట్రామ్, పరుచూరి సుభాష్ చంద్రబోస్, అయినపూడి భాను ప్రకాష్, బండి పరాత్పరరావు, అత్తలూరి గోపిచంద్, కాకుమాని రంగారావు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్, కొనకళ్ల, రంగనాథ్‌బాబు



స్వచ్ఛ చల్లపల్లి దేశానికే స్ఫూర్తిదాయకం

● **3వేల రోజుల పాటు కొనసాగిన స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం**

చల్లపల్లి, జనవరి 14: 3000 రోజులపాటు నిర్విరామంగా కొనసాగిన స్వచ్ఛ చల్ల పల్లి కార్యక్రమం దేశానికే స్ఫూర్తిదాయకమని విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు అన్నారు. డాక్టర్ డీఆర్కే ప్రసాద్, డాక్టర్ పద్మావతి నేతృత్వంలో నిర్వహి స్తున్న స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం 3000 రోజులకు చేరిన సందర్భంగా ఆదివారం గంగుల వారిపాలెం రోడ్‌లోని సన్‌ఫ్లవర్ స్ప్లెండర్ సిటీవద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన స్వగ్రామం పెదమద్దాలికి చెందిన వైద్యుడు డీఆర్కే ప్రసాద్ స్వచ్ఛ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారని తెలుసుకుని చల్లపల్లికి వచ్చానని తెలి పారు. డీఆర్కే దంపతులు అంకితభావం, సేవాతత్వం, త్యాగం కారణంగానే ఇన్ని రోజులు కొనసాగించగలిగారన్నారు. సర్పంచ్ కృష్ణకుమారి, అధికారులు, గ్రామస్థుల సహకారం అభినంద నీయమన్నారు. స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమానికి స్వచ్ఛాంధ్ర మిషన్ సహకారం లభించేలా కృషిచేస్తానని తెలిపారు. స్వచ్ఛ కార్యకర్తల నిస్వార్థ శ్రమతో స్వచ్ఛ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నట్లు డీఆర్కే ప్రసాద్ తెలిపారు. తొలుత గంగులవారి పాలెం రోడ్‌లో విశ్రాంత సీఎస్ మొక్కను నాటి నీరుపోశారు.


స్వచ్ఛ కార్యకర్తలతో విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు



విజయవాడ: జయరామ్	నూజివీడు : ద్వారక కాంప్లెక్స్
విజయవాడ: స్వర్ణమల్టీప్లెక్స్	ఆగిరిపల్లి : అనుడీలక్స్
విజయవాడ: జి3రాజ్‌యువరాజ్	ఇబ్రహీంపట్నం : స్వర్ణసినీమ్యాక్స్
విజయవాడ: ఊర్వశి INOX	కంచికచర్ల : శ్రీనివాస
విజయవాడ: మీరాజ్‌సినిమాస్	నందిగామ : లక్ష్మీప్రసన్న
ఎం.జి.రోడ్డు : లైలా INOX	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్‌సినిమాస్
లబ్బీపేట : పీవిపి సినీపోలీస్	మైలవరం : నారాయణథియేటర్
లబ్బీపేట : పివిఆర్ సినిమాస్	తిరువూరు : శ్రీకృష్ణాటాకీస్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	విస్సన్నపేట : వెంకటేశ్వర
పటమట : LEPL INOX	
అశోక్‌నగర్ : పవర్1 సినీపోలీస్	
వన్‌టౌన్ : సాయిరామ్‌స్క్రీన్స్	
పాయకాపురం: తారాస్క్రీన్స్	
కంకిపాడు : శ్రీరామచంద్ర	
ఉయ్యూరు : దీపక్‌మహల్	
మచిలీపట్నం : రేవతి పి.ప్యాలెస్	
గుడివాడ : భాస్కర్	
గుడివాడ : బాలాజీ	
కైకలూరు : మాగంటిథియేటర్	
బంటుమిల్లి : శ్రీదుర్గామహల్	
హనుమాన్‌జంక్షన్ : శ్రీకృష్ణాటాకీస్	



రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

పామర్రు : మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిపై కురుమద్దాలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. కురుమద్దాలికి చెందిన తానేటి హరీష్(22), పంది గోవింద్(22) స్థానిక బంకులో ఆదివారం ఉదయం పెట్రోల్ పోయిం చుకుని గ్రామంలోకి వస్తున్న తరుణంలో ఎదురుగా వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొని అక్క డికక్కడే మృతి చెందారు. ఇరువురు యువకులు సంక్రాంతి రోజున దుర్మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు ఆలుము కున్నా యి. ఎస్సై ప్రవీణ్ కుమార్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. **నాగాయలంక** : ఎదురుమొండి దీవులలో అడవి పందుల గుంపు అడ్డు వచ్చి బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. ఎదురుమొండి గ్రామ శివారు గొల్లమంద గ్రామానికి చెందిన ఆరేపల్లి వెంకటేశ్వరరావు (50) ఉదయం 6 గంటల సమయంలో తన బండిపై పొలానికి వెళ్తూ ఒక్కసారిగా అడవి పందుల గుంపు రోడ్డు పైకి వచ్చి వెంకటేశ్వరరావు బండికి గుద్దుకున్నాయి. బైక్ అదుపు తప్పి వెంకటేశ్వరరావు కింద పడి గాయపడ్డాడు. అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చే సరికి చనిపోయాడు. పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రబాబు సభను విజయవంతం చేయండి : కొనకళ్ల, ఉమా

పెడన రూరల్/ ఘంటసాల : గుడివాడలో ఈనెల 18న జరిగే రా కదలిరా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయ ణరావు పిలుపునిచ్చారు. పెడన, ఘంటసాలల్లో జరిగిన సమావేశంలో ఆయనతో పాట్లు కేశి నేని చిన్ని, వెనిగండ్ల రాము, ఏడుకొండలు, బొడ్డు వేణుగోపాలరావు తదితరులు పాల్గొ న్నారు. **కూచిపూడి/ పమిడిముక్కల** : ఈనెల 18న గుడివాడలో జరిగే టీ డీపీ అధినేత చంద్రబాబు బహిరంగసభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మొవ్వ పమిడిముక్కలలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి గురుమూర్తి, తాతినేని పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	110, 118, 129
చికెన్ విత్ స్కిన్	208
చికెన్ స్కిన్‌లెస్	218

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.50

చీకటి జీవోలు దహనం

ప్రజా వ్యతిరేక విధానాల జీవోలను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపిన టీడీపీ నేతలు



భోగి మంటల్లో ప్రభుత్వ చీకటి జీవోలు దహనం చేస్తున్న వైవీబీ, రంగన్నగూడెంలో ఆళ్ల

ఉయ్యూరు, జనవరి 14 : జగన్మోహన్‌రెడ్డి చీకటి పాలనకు స్వస్తి పలుకుతూ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చంద్రబాబు పాలన రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. భోగి పండుగ పురస్కరించుకుని ఆదివారం ఆయన నివాసం వద్ద భోగి మంటలు వేసి అందులో రాష్ట్ర ప్రభుత్వ చీకటి జీవోలను తగులబెట్టారు. మాజీ సర్పంచ్ యలమంచిలి భ్రమరాంబ, రామ్మోహన్ పాల్గొన్నారు. **గన్నవరం :** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు సీఎం కావాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం అన్నారు. మండలంలో పలు గ్రామంలో టీడీపీ నాయకులు భోగి మంటల్లో జీవో నెంబర్-1తో పాటు ప్రజా వ్యతిరేక జీవోలను దహనం చేశారు.

హనుమాన్‌జంక్షన్ : వైసీపీ ప్రభుత్వం కారణంగా రాష్ట్ర ప్రజలకు పట్టిన కీడు రాబోయే రోజుల్లో పోయి ప్రజలందరికి మంచి రోజులు రావాలని టీడీపీ తెలుగు మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి అన్నారు. పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఇచ్చిన పిలుపు కీడు తొలగాలి- ఏపీ వెల గాలి కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ప్లకార్డులను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు.

హనుమాన్ జంక్షన్‌రూరల్ : ప్రజలను పీడించే పాలన సాగిస్తున్న వైసీపీ కీడు తొలగి టీడీపీ, జనసేన ప్రభుత్వ ఏర్పాటు కావాలని టీడీపీ నాయకుడు ఆళ్ల గోపాలకృష్ణ, ఎన్నారై తుమ్మల రాంబాబు అన్నారు. రంగన్నగూడెం గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో కీడు తొలగాలి...ఏపీ వెలగాలి కార్యక్ర మంలో భాగంగా ప్రజా వ్యతిరేక జీవో ప్రతులను భోగిమంటల్లో దహనం చేశారు. మొవ్వా వేణుగోపాల్, పుసులూరి లక్ష్మీనారాయణ, సర్పంచ్ కసుకుర్తి రంగామణి, మొవ్వా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

పెనమలూరు, జనవరి 14 : తాడిగడప వందడుగుల రోడ్డులోని కామినేని ఆసుపత్రి దాటిన తర్వాత పొలాల్లో ఉన్న మోటారు షెడ్డులో ఒక మహిళ మృతి చెందడంపై పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ రామారావు తెలిపిన వివరాల మేరకు.. వందడుగుల రోడ్డులో నివాసముంటున్న గరిమెళ్ల కిరణ్‌గోపాల్ భార్య నాగమణి(32) మృతదేహాన్ని పోలీసులు మోటారు షెడ్డులో కనుకొన్నారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

ఇతరులను కించపరచడం నేరం

తాడిగడప మునిసిపాలిటీ పరిధిలో ఇతరులను విమర్శిస్తూ ఏర్పాటు చేసే ఫ్లెక్సీల ఏర్పాటు దారులపై కఠిన చర్యలుంటాయని టీపీఓ యార్లగడ్డ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇతరులను కించ పరిచే ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవన్నారు.

వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయారు

పెదఓగిరాల(ఉయ్యూరు), జనవరి 14 : పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్, బస్సు చార్జీల మోతతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విసిగిపోయి, తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని పార్టీ నాయకుడు పోతిరెడ్డి అన్నారు. పెదఓగిరాలలో ఆదివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు, మహిళలకు ఒనగూరే లబ్ధిని ఇంటింటికి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుభాని, బందెల మున్న పాల్గొన్నారు.

అంగన్వాడీల సత్తా చూపుతాం



గన్నవరం, కంకిపాడులో జీవోలు దహనం చేస్తున్న అంగన్వాడీలు

గన్నవరం, జనవరి 14 : జగన్ మనసు మార్చుకొని తమ సమస్యలు పరిష్కారించాలని లేకుంటే, రానున్న ఎన్నికల్లో అంగ న్వాడీల సత్తా చూపుతామని అంగన్వాడీ నాయకులు అన్నారు. ఎస్మా జీవోలను భోగి మంటలు వేసి నిరసన తెలిపారు. గన్నవరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన ధర్నా ఆదివారానికి 34వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ, శాంతియుతంగా న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించమని కోరుతుంటే ఏమాత్రం పట్టించుకోవటం లేదన్నారు. అంగ న్వాడీలంటే ప్రభు త్వానికి చిన్నచూపుగా ఉందని ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామన్నారు.

కంకిపాడు : అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేదని సీపీఎం మండల కార్యదర్శి తాడంకి నరేష్ అన్నారు. భోగి పండుగ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన భోగి మంటల్లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 2ను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కంకిపాడు క్లస్టర్ అధ్యక్షురాలు వై. నళిని కుమారి పాల్గొన్నారు.

సీఐటీయూ సంతకాల సేకరణ

హనుమాన్‌జంక్షన్ : అంగన్వాడీ కార్యకర్తల న్యాయబద్ధమైన కోర్కెలను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. సీఐటీయూ బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంగన్వాడీ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా గత 34 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా హను మాన్‌జంక్షన్‌లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయ డెయిరీ చైర్మన్ తొలి సంతకం చేసి సంఘీభావం తెలియ జేశారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు బేత శ్రీనివాసరావు నాయకత్వంలో ముఠా, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పుట్టగుంట ఫాం హౌస్‌లో
సంక్రాంతి సందడి



భోగి మంటలు వేస్తున్న పుట్టగుంట సతీష్‌కుమార్

హనుమాన్‌జంక్షన్, జనవరి 14 : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ తన ఫాం హౌస్‌లో ఘనంగా భోగి పండుగ నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సంస్కృతి సంప్రదాయాలు నేటితరానికి గుర్తు చేసే విధంగా సన్నాయి మేళాలు, గంగిరెద్దు విన్యాసం, భోగి మంట, గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి సంక్రాంతి శోభను గుర్తు చేశారు. పలువురు చిన్నారులకు భోగి పళ్లు పోశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు లయన్స్ నేతలు నందిగం స్వామి, చలసాని వెంకటేశ్వరరావు, మేడికొండ రామకృష్ణ, అట్లూరి శ్రీనివాసరావు, అక్కినేని రాఘవేంద్రరావు, యలమంచిలి శ్రీరామ చంద్రమూర్తి, తాడి రంగారావు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న తోట కరుణ

గన్నవరం, జనవరి 14 : యువత వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఏఎంసీ చైర్ పర్సన్ తోట కరుణ అన్నారు. మండలంలోని సూరంపల్లి యంగ్ బాయ్స్ కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్ పర్సన్ తోట కరుణ మాట్లాడుతూ గత ఏడేళ్లుగా టోర్నమెంట్ నిర్వహించటం అభినందనీయమన్నారు. 46టీమ్‌లు రాగా హోరాహోరీగా జరిగిన పోటీల్లో సావరగూడెం మహేష్ సీసీ మొదటి స్థానంలో నిలవగా అడవినెక్కలం బీజేఆర్ సీసీ రెండవ స్థానంలో నిలచింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఇద్దరికి కందిమళ్ల సరస్వతీ ఛారిటబుల్ ట్రస్టు తరపున నగదు బహుమతిని అందజేశారు.

వీరవల్లిలో ..

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : తెలుగువారి పండుగైన సంక్రాంతి సందర్భంగా యువతకు కబడ్డీపోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ నగేష్ సర్పంచ్ కమలాబాయి అన్నారు. వీరవల్లిలో యుఎఫ్ఓ ఆధ్వర్యంలో గుడివాడ ఏఎన్నార్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గోపి పర్యవేక్షణలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా జూనియర్, సీనియర్ విభాగాల్లో 26 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి.

మండవ వారి ఆత్మీయ సమ్మేళనం రేపు

పెనమలూరు, జనవరి 14 : రెండు తెలుగు రాష్ట్రాలు, దేశ విదేశాల్లో స్థిరపడిన మండవ కుటుంబాలను ఒక తాటిపైకి తీసుకువచ్చే ఆత్మీయ సమ్మేళనం 16న నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. విజయవాడ కానూరు ధనేకుల కళ్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో మండవ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆర్గనైజర్లు మండవ శ్రీనివాస్, మండవ గౌతమ్ కోరారు. వివరాలకు 9393593555, 9494943328 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

చంద్రబాబు నిమ్మకూరు రాక 18న

పామర్రు : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు నిమ్మకూరు విచ్చేస్తారని మండల టీడీపీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర ఆదివారం తెలిపారు. ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు నివాళులర్పించిన అనంతరం హెలికాప్టర్‌లో గుడివాడ సభకు వెళ్తారన్నారు.


చీకటి జీవో ప్రతులు భోగి మంటల్లో వేస్తున్న కొనకళ్ల


బందరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం వద్ద...


కానూరులో గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో..


డోకిపర్రులో వెనిగండ్ల రాము..

భోగి మంటల్లో ప్రభుత్వ చీకటి జీవోలు

మచిలీపట్నం టౌన్, జనవరి 14 : భోగితో రాష్ట్రానికి జగన్‌పీడ త్వరలో వదిలిపోతుందని మాజీ ఎంపీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ అన్నారు. వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన చీకటి జీవో ప్రతులను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్యతో కలిసి భోగి మంటల్లో దహనం చేశారు. కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ, జగన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. టీడీపీ అసెంబ్లీ నియోజక వర్గ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు లంకే నారాయణప్రసాద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, లంకే శేషగిరి , మరకాని పరబ్రహ్మం, గుమ్మడి విద్యాసాగర్, ఆళ్ల మాధవ, బడే రమణ, ఎండీ ఇలియాస్ బాషా , పిప్పళ్ళ కాంతారావు, సలీం, గోకుల్ శివ, పివిఫణికుమార్ తదితరులు భోగి మంటల్లో జీవోల ప్రతుల వేసి దహనం చేశారు. బందరు మం డలం కానూరు గ్రామంలో తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగురైతులు భోగి మంటల్లో రాష్ట్ర ప్రభుత్వ చీకటి జీవోలను దహనం చేశారు. గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, ధాన్యానికి గిట్టుబాటు ధరలేక సంక్రాంతి పండుగ ఆనందాన్ని రైతులు పొందలేకపోతున్నారన్నారు. జగన్‌పీడ త్వరలో వదిలిపోతుందన్నారు. **గుడివాడ రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక పరిపాలన సాగిస్తోందని మాజీ ఎంపీపీ గుత్తా శివరామకృష్ణ అన్నారు. బొమ్ములూరు గ్రామంలో ప్రభుత్వ చీకటి జీవోల ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేశారు. **గుడ్లవల్లేరు :** రాష్ట్రంలో సైకో పాలనతో ప్రజలు విసిగి పోయారని పేర్కొంటూ డోకిపర్రులో ప్రభుత్వ జీవోల ప్రతులను నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము భోగి మంటల్లో వేసి దహనం చేశారు. టీఎన్‌టీయూసీ నాయకులు వీరమాచనేని రత్నాకర్, డోకిపర్రు గ్రామ పార్టీ అధ్యక్షుడువీరమాచనేని శివప్రసాద్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు తెల్లాకుల నాగలక్ష్మి పాల్గొన్నారు. **ఘంటసాల :** టీడీపీ పిలుపు మేరకు కీడు తొలగాలి - ఏపీ వెలగాలి కార్యక్రమాన్ని ఆదివారం కొడాలి గ్రామంలో నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు భోగి వేడుకల్లో పాల్గొని రాక్షస పాలనకు చరమగీతం పాడు సమయం ఆసన్నమైందని తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కంఠమనేని రాజ గోపాలరావు పాల్గొన్నారు. కాగా, శ్రీకాకుళంలోని సోమిశెట్టి వారి వీధిలో ఆదివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. టీడీపీ నాయకులు ఆత్కూరి నాగరాజు, కోడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పిల్లలకు భోగి పండ్లు పోసి అంగన్వాడీల నిరసన

ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్ర బంద్

● అంగన్వాడీ నేతల హెచ్చరిక

మచిలీపట్నం టౌన్ : అంగన్‌వాడీ కార్యకర్తల జీతాలు పెంచకపోతే రాష్ట్ర బంద్‌కు సిద్ధంగా ఉన్నామని అంగన్‌వాడీ కార్యకర్తల జిల్లా సంఘం అధ్యక్షురాలు రమాదేవి హెచ్చరించారు. ఆదివారం నాటికి అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె 34వ రోజుకు చేరుకుంది. శిబిరంలో భోగిమంటలు వేశారు. పిల్లలకు భోగిపండ్లు పోశారు. సంతకాల ఉద్యమం చేపట్టారు. శిబిరంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి రెజీనారాణి మాట్లాడారు. లక్ష సంతకాలతో సీఎంకు మహజర్ సమర్పిస్తామన్నారు. యుటీఎఫ్ నేత ఉమామహేశ్వరరావు, లెనిన్‌బాబు, ఎల్ఐసీ ఉద్యోగుల నేత టి.చంద్రపాల్, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులసంఘం నాయకుడు యూనస్, సీఐటీయూ నాయకులు సిహెచ్. జయరావు, బి.సుబ్రహ్మణ్యం, నాంచారమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

గుడివాడ రూరల్ : అంగన్వాడీల పోరుకు యూటీఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎస్మా జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. మండవల్లి మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, మేడా శ్రీనివాసరావు, సాయిలక్ష్మీ, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **పామర్రు :** అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించి, వెంటనే వేతనాలు పెంచాలని, ఎస్మాను విరమించాలని అంగన్వాడీల సంఘం ఉపాధ్యక్షురాలు కొడాలి ఉమారాణి డిమాండ్ చేశారు. ఎస్మా జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. చిన్నారులకు శిబిరం వద్ద భోగిపళ్లు పోశారు. జరిపారు. రత్నశ్రీ, పద్మ, చిన్నారి, గంగాధర్ రాజు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ఖండిస్తూ అవనిగడ్డ ప్రధాన కూడలిలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.కనకరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ జీవోల ప్రతులను దహనం చేశారు. మండల శాఖ అధ్యక్షుడు కె.జీవేంద్రరావు, ఎస్ఎస్.స్వామి, ఎం.పూర్ణచంద్రరావు, కొండవీటి అశోక్, సింహాద్రి శ్రీనివాసరావు, వి.బుజ్జిబాబు, బందెల గోవర్ధన్ రావు, యాసం శోభన్ బాబు, బడే దాశరధి, ఎస్వీ.ఆర్, కె.నాగార్జున పాల్గొన్నారు.



భూహక్కు జీవో ప్రతుల దహనం

తోట్లవల్లూరు : ఏపీ కౌలురైతు సంఘం నాయకులు భూ హక్కు జీవో ప్రతులను బొడ్డపాడులో ఆదివారం భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ చట్టం వల్ల రైతులు తమ సొంతభూములు, అసైన్డ్ ల్యాండ్ కోల్పోయే ప్రమాద ముందని ఏపీ కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. శివశంకర్, మరియదాసు, టి నరేష్, జోజి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గోమాతకు సీమంతం

పామర్రు : గోమాతకు పామర్రులో అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు సీమంతంనిర్వహించారు. బాపూజీపేటలోని మురారి వెంకట శ్రీరామమూర్తి నాగలక్ష్మి దంపతులకు చెందిన గోమాతకు లోక కల్యాణార్థం ఈడే పెద బుల్లియ్య మిత్ర బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా సీమంతాన్ని నిర్వహించారు.

గోపూజ చేస్తే మాధవుడిని పూజించినట్టే

మచిలీపట్నం టౌన్ : గోవును పూజిస్తే మాధవుని పూజించినట్టే అని ఇస్కాన్ ప్రతినిధి నందగోపాల్ దాస్ అన్నారు. పల్లపాటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం నగర సంకీర్తన నిర్వహించారు. జగన్నాథమందిరం వద్ద గోపూజ నిర్వహించారు. అభినవ్, బృందావన దాస్, సురేంద్రనాథ్ దాస్, రాంబాబు, సత్యనారాయణ, శ్రీహరి దాస్, సుబ్బారావు, శివనాగప్రసాద్ పాల్గొన్నారు.



టీడీపీ గెలుపునకు కృషి : యలవర్తి

గుడివాడ : మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆదివారం మంగళగిరిలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాముతో కలిసి మర్యా దపూర్వకంగా భేటీ అయ్యారు. లోకేష్ మాట్లాడుతూ గుడివాడ పట్టణాభివృద్ధికి యలవర్తి చేసిన కృషి మరువలేని దన్నారు. గుడివాడలో టీడీపీ విజయానికి కృషి చేయాలని యలవర్తికి తెలిపారు. యలవర్తి మాట్లాడుతూ గుడివాడలో టీడీపీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కె.తులసీ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడిగా గుజ్జర్లమూడి

గుడివాడ : కార్మికుల హక్కుల సాధనకు కృషి చేయాలని ఏఐటీయూసీ కన్వీనర్ టి.తాతయ్య కోరారు. ఎన్‌జీవోస్ హోంలో నియోజకవర్గ ఏఐటీయూసీ నాల్గో మహాసభను నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గూడపాటి ప్రకాష్‌బాబు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గుజ్జర్లమూడి శేషు, చింతలూరి సత్యనారాయణ, కార్యదర్శిగా దుం పల వెంకటనరసింహారావు, కోశాధికారిగా మాడుగుల రేణుశివకుమార్, ఆఫీస్ బేరర్లుగా ఐదుగురు సభ్యులను ఎన్నుకున్నారు. కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రయాణికురాలి నగదు, నగలు చోరీ

పెడన : బస్సులో ప్రయాణిస్తున్న మహిళకు చెందిన నగదు, ఆభరణాలు చోరీకి గురయ్యాయి. మచిలీపట్నం గాంధీనగర్‌కు చెందిన పులవర్తి రమాదేవి ఈనెల 12న మచిలీపట్నం నుంచి ఆర్టీసీ బస్సులో అక్క మనుమడి పుట్టిన రోజు వేడుకల్లోపాల్గొనేందుకు సింగరాయపాలెం సమీపంలోని వాడవల్లికి వెళ్లారు. ఇంట్లో భర్త, కొడుకు లేకపోవడంతో దొంగలు పడతారేమోనన్న భయంతో ఆమె లక్షా 26 వేల రూపాయల నగదు, 18 కాసుల 200 గ్రాముల బంగారు ఆభరణాలు సంచిలో పెట్టుకుని వాడవల్లికి బయలుదేరారు. బస్సు మార్గ మధ్యంలోని పెడన దాటుతుండగా ఆమె సంచిని చూసుకుంది. సంచిలో నగదు, ఆభరణాలు కనిపించలేదు. వాటిని సంచిలో పెట్టుకోలేదేమోననుకున్న ఉమాదేవి వాడవల్లి వెళ్లిపోయి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఈనెల 13న మచిలీ పట్నంలోని తన ఇంటికి వెళ్లి చూడగా నగదు, నగలు కనిపించలేదు. అవి బస్సులోనే అపహరణకు గురయ్యాయని గ్రహించిన ఉమాదేవి తన భర్తతో కలసి వెళ్లి చిలకలపూడి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడి పోలీసుల సూచన మేరకు ఆమె ఆదివారం పెడన పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పెడన జడ్పీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెడన : భట్ట జ్ఞాన కోటయ్య జడ్పీ హైస్కూల్‌లో 1989-90 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తరలివచ్చి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థి బళ్ళ గంగయ్య, ఆయన భార్య జ్యోత్స్న రాణి కౌన్సిలర్ పదవులను అలంకరించడంతో వారిరువురినీ సన్మానించారు. ఈ సమ్మేళనానికి మల్లి, చిదంబరం నేతృత్వం వహించారు.



వైభవంగా గోదారంగనాథుల కల్యాణం

చల్లపల్లి : ధనుర్మాసోత్సవాల ముగింపు సందర్భంగా గరుడ ఆంజనేయ సహిత వేంకటేశ్వరస్వామి ఆలయం లో ఆదివారం గోదా రంగనాథుల కల్యాణోత్సవం నయనానందకరంగా జరిగింది. బృందావనం ధన్వంతరాచార్యులు నేతృత్వంలో ప్రవాస భారతీయులు డాక్టర్ దండమూడి రాజేంద్రప్రసాద్ - ఝూన్సీలక్ష్మి దంపతులు పీటలపై కూర్చుని కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఐదు వేల మందికి అన్నసమారాధన జరిగింది. మోపిదేవి ద్వారకానాథ్, పత్రి హనుమంతరావు, నూజెళ్ల బాబు, ఉప్పాల ఏడుకొండలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. **అవనిగడ్డ :** గీతా మందిరంలో గోదా రంగనాథుల శాంతి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. వాసుదేవ భట్టాచార్యులు, నల్లూరి నరసింహమూర్తి బ్రహ్మత్వంలో కల్యాణం జరుగగా, గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి తోట శ్రీనివాసరావు దంపతులు నిర్వహించారు. అన్నసమారాధన జరిగింది. ధర్మకర్తలు వై.శ్రీహరిబాబు, భోగాది రాము ఏర్పాట్లు పర్యవేక్షించారు.

చిన్నారులకు భోగిపండ్లు

చల్లపల్లి : చల్లపల్లి 3000 రోజుల వేడుకలో భోగి మంటల కార్యక్రమం కన్నులవిందుగా జరిగింది. విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, స్వచ్ఛ చల్లపల్లి సారధులు డాక్టర్ డీఆర్కే.ప్రసాద్, డాక్టర్ పద్మావతి చిన్నారులకు భోగిపండ్లు పోశారు. **కూచిపూడి :** కూచిపూడిలో చిన్నారులతో బొమ్మల కొలువులు పెట్టించి ముత్తైదువులు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు.


భోగి పండుగ వేడుకల్లో చిన్నారులు



శ్రీరామపాదక్షేత్రంలో భోగి వేడుక

నాగాయలంక : శ్రీరామపాదక్షేత్రంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, మండలి వెంకట్రామ్ (రాజా) - సుప్రియ దంపతులు, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, ఆలయ కమిటీ చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు దంపతులు భోగి మంటను వెలిగించారు. చిన్నారులకు భోగిపండ్లను పోసి ఆశీర్వదించారు. గడ్డిపాటి శ్రీనివాసరావు, తలశిల నాని, మండవ బాబురావు, వర్రే రాంబాబు, చిట్టా వీర అన్నపూర్ణయ్య, ఉప్పల ప్రసాద్ పాల్గొన్నారు. రంగవల్లుల పోటీల విజేతలకు బహుమతులందజేశారు. టి.ఎన్.రత్నకుమారి, మండలి లత, గడ్డిపాటి మంజూష పర్యవేక్షించారు.